జిల్లా సైన్స్ ప్రదర్శనలో అరివేముల విద్యార్థులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రకాశం జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో అరివేముల హై స్కూలు విద్యార్థులు యశ్వంత్ మరియు తేజ మండలం తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు యస్ కవితా ప్రియ తెలిపారు. ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి ప్రదర్శనలో వీరు పవన విద్యుత్ గురించి తెలిపే ప్రాజెక్టును సైన్స్ ఉపాధ్యాయులు జీ సుప్రజ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు షేక్ నయుమ్ తదితరులు అభినందించారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ముస్లిం సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 65వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ పామూరు మండల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా (ఖాజీ) మండల అధ్యక్షులు షేక్ సలీం మండల ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని పట్టణ గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ భాషా అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా (లిబర్టీ) షేక్ చాంద్ భాషా (బుజ్జి భాయ్) షేక్ కాలేషా ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రమణారెడ్డి నామినేషన్‌కు తరలివెళ్లిన ఏపీటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : చిత్తూరులో జరిగిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ యంఎల్‌సి అభ్యర్థి ఎల్‌సి రమణారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ నాయబ్ రసూల్, పి రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు చెన్నయ్య, హాజరత్‌రెడ్డి, హరిబాబు, సుబ్బరాయుడు, బి శివప్రసాదాచారి, జి.రామకృష్ణ, వహీద్, రాములు, ఎన్ రమేష్, ఖాజా మస్తాన్, హమ్మద్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సాల్మన్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

వేసవిలో ఆరుతడి పంటగా నువ్వుల సాగు లాభదాయకం

విశాలాంధ్ర-తాళ్లూరు : వేసవిలో ఆరుతడి పంటగా నువ్వుల సాగు చేయడం రైతులకు లాభదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రెండవ పంటగా ఫిబ్రవరి నెలలో తక్కువ వ్యయం, తక్కువ వనరులతో, అధిక దిగుబడిని పొందడానికి వేసవి పంటగా నువ్వుల పంట సాగు చేయడం ఉత్తమమని ఆయన అన్నారు. చీడపీడల నుండి రక్షించబడడమే గాక విత్తన నాణ్యతను బట్టి అధిక దిగుబడిని పొందవచ్చని ఆయన తెలిపారు. గౌరీ, మాధవి, యలమంచిలి రకాలు చాలా ఉత్తమమైన వని, కిలో విత్తనానికి మూడు గ్రాముల థయ్‌రంతో విత్తన శుద్ధి చేసి ఉపయోగించాలని ఆయన తెలిపారు. కలుపు మొక్కల నివారణకు పెండిమిథలిన్ 30 శాతం ఎకరానికి పిచికారి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, రైతులు పాల్గొన్నారు.

రైతు పట్ల చిత్తశుద్ధి ఏది

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుడిపాటిపల్లెలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వెలుగొండ కాలవను తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతులు పాలిట శాపం లాగా మారారని రైతులకు ఆదుకునేందుకు ఒక్క పథకము కూడా సరిగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ముఖ్యమంత్రి అయిన తర్వాత నెట్టేట ముంచారని మాట తప్పను మడమ తిప్పనంటూ అన్నీమాటలు తప్పారని జగన్ ముఖ్యమంత్రి అయితే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోటాటి సుబ్బారెడ్డి, ఆవుల మాలకొండా రెడ్డి, వెన్న రమణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులు నరసింహారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంగటయ్య, గోనా చక్రి, బాసు సుబ్బారెడ్డి, ఐటీడీపి నాగరాజు, చిన నాగయ్య, విజయ్, చిన్న, ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోలాహలంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల నిమినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ నామినేషన్ల సందర్భంగా బుధవారం ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో ఒంగోలు నగరం జనసంద్రంగా మారింది. చిత్తూరు ప్రకాశం నెల్లూరు జిల్లా నుంచి ఈ నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు వివిధ సంఘాల నేతలు ఉపాధ్యాయులు తరలిరావడంతో బుధవారం సుందర వాతావరణం నెలకొంది. వివిధ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. దీంతో నగరంలోని వీధులన్నీ హోరెత్తాయి. బుధవారం నెల్లూరు ప్రకాశం చిత్తూరు పట్టభద్రులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ప్రధాన పార్టీలైన వైసిపి టిడిపి పిడిఎఫ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చిత్తూరు ప్రకాశం నెల్లూరు పట్టభద్రులు ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు వైసీపీ అభ్యర్థులైన శ్యాం ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలో నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్, ఆర్కే రోజా తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, చింతల రామచంద్రారెడ్డి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కంచర్ల శ్రీకాంత్ పార్టీ నేతలైన బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పులివర్తి నాని, మాజీ మేయర్ కటారి హేమలత తదితర నేతలతో ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. పిడిఎఫ్ అభ్యర్థులు బాబురెడ్డి వెంకటేశ్వరరెడ్డి నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యంతో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ల నియామకం :

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ముగ్గురు అబ్జర్వర్లను నియామకం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం చిత్తూరు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా కె.సునీత ఐఏఎస్, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా కోన శశిధర్ ఐఏఎస్ వారిని, స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులుగా బి. శ్రీధర్ ఐఏఎస్ వారిని నియమిస్తూ ఎన్నిక సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికల విధుల నుంచి ఎమ్మార్వో తొలగింపు :

చిత్తూరు ఎమ్మార్వో పార్వతిని ఎమ్మెల్సీ ఎన్నికల విధుల నుంచి తొలగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు నగరానికి చెందిన రాంబాబు అనే వ్యక్తి ఓటును ఎమ్మార్వో తొలగించడంతో దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఎన్నికల సంఘం ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల విధుల నుంచి చిత్తూరు ఎమ్మార్వోను తొలగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.

లారీలు ఢీకొని ఒకరు మృతి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండజాతీయ రహదారిపై బుధవారం వేకువ జామున ముందుగా వెళుతున్న లారీని మరొక లారీ ఢీ కొని రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన సింగరాయకొండ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు స్థానిక కలికివాయప్లై ఓవర్ మీద ఒంగోలు నుండి నెల్లూరు వైపు వెళుతూ ముందుగా వెళుతున్న ఐచర్ లారీ అకస్మాత్తుగా నెమ్మదించగా వెనక నుండి వచ్చే మరొక ఐచర్ లారీ అదుపుతప్పి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదం సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ ఫాతిమా హైవే పోలీసులు చేరుకొని ప్రమాదంలో లారీ క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్ సిహెచ్ వీరరాజును లారీ అద్దాలు పగులగొట్టి బయటకు తీశారు. వెంటనే క్షతగాత్రుడును ఒంగోలు రిమ్స్ తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడు కోనసీమ జిల్లా తాతపూడి గ్రామానికి చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు. రాజమండ్రి నుండి రామేశ్వరం వెళుతూ ఈ ప్రమాదం జరిగిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రమాదానికి గురైన లారీలను పక్కకు తీసివేశారు.

జిల్లాలో విద్యుత్ బకాయిలు రూ.525 కోట్లు

విద్యుత్ ఎస్ఈ కేవీ సత్యనారాయణ

విశాలాంధ్ర-మార్కాపురం : జిల్లాలో మొత్త రూ.525 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు ఆశాఖ ఎస్ఈ కేవీ సత్యనారాయణ తెలిపారు. బుధవారం సాయంత్రం మార్కాపురం విద్యుత్ డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందులో ఆర్ డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖల బకాయిలు 300 కోట్ల రూపాయలు ఉన్నాయని రెవెన్యూ, హాస్పిటల్స్, కోర్టులు, అగ్రికల్చర్, ఫిషరీస్ తదితర శాఖల నుంచి కూడా బకాయిలు రావాల్సి ఉందన్నారు. మార్చిలోగా బకాయిలు చెల్లించాలని ఆయా శాఖల హెచ్ఓడిలకు లేఖలు పంపినట్లు తెలిపారు. కాగా జిల్లాలో మొత్తం 720 జగనన్న లే ఔట్లు ఉండగా ఇందులో 480 లేఅవుట్‌లలో విద్యుద్దీకరణ పూర్తయిందన్నారు. దాదాపు 2 వేల గృహాలకు విద్యుదీకరణ పూర్తి చేశామన్నారు. కాలనీ పక్కనే సొంతంగా గృహాలు కట్టుకున్న మరో 10 వేల మందికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వమే ఉచితంగా సర్వీస్‌వైర్, మీటర్ ఇస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకున్న వారికి 48 గంటల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 22 వరకు 16,844 ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ఇంకా 6 వేల కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని మార్చి ఆఖరి నాటికి ఇవ్వాలని ఏఈలకు ఆదేశాలు ఇచ్చానన్నారు. దర్శిలో 1600 మందికి మార్కాపురం డివిజన్‌లోని 2400 మందికి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. జిల్లాలో డీబీటీ క్రింద రైతులతో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించామని మరో 6 వేల మందితో చేయించాల్సి ఉందన్నారు. సమావేశంలో ఈఈ నాగేశ్వర్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పిద్దాం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా సామాజిక పరివర్తన మార్పు పై జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఏర్పాటు అయిన జిల్లా కమిటీ సభ్యులు బుధవారం హనుమంతునిపాడు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా హనుమంతునిపాడు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి పెద్దిరాజు అధ్యక్షతన సి.ఆర్.పిలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని మరల బడిలో చేర్పించి వయసుకు తగ్గ చదువు నేర్పించి వారిని బడిబాట పట్టించడానికి జిల్లా కలెక్టర్ మరియు ఎస్‌బిసిసి సెల్ జిల్లా కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ అన్నారు. మండలంలో బాల కార్మికులను మరియు వెట్టిచాకిరిలో ఉన్న బాలలను గుర్తించి వారికి పునరావాసం కల్పించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎంఈఓ పెద్దిరాజు తెలిపారు. బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను ఎక్కడ ఉన్నారో సమాచారన్ని సేకరించాలని సి.ఆర్.పిలను కోరారు. పిల్లలను గుర్తించిన తర్వాత అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రజాప్రతినిధులు, విద్యా కమిటీల సహకారంతో మండలంలో బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేటట్లుగా కృషి చేద్దామని తెలిపారు. అలాగే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి బాల్య వివాహాలు చేసుకోవద్దని, బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, అత్యవసర పరిస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100,1098,181,112 పై బాలికలకు అవగాహన కలిగించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి గర్భిణులకు బాలింతలకు రక్తహీనత, బెస్ట్ ఫీడింగ్ మరియు వైయస్సార్ పోషణ కిట్టులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి,ఎస్బిసిసి సెల్ జిల్లా కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వూరి వివాహ వేడుకల్లో ఉగ్ర

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని హెచ్ఎంపాడు గ్రామానికి చెందిన అర్వూరి చిన్న చెన్నయ్య కుమార్తె శ్రావణి వివాహం బుధవారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీ నందు జరుగుతున్న వివాహ వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు మండల వైసీపీ ఎంపీటీసీ నాయకులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, తమ్మినేని శ్రీని వాసులురెడ్డి, కూరాకు బాల నారాయణ యాదవ్,కాటేపల్లి చిన్నఅవులయ్య, దోసపాటి రమణ, గంటా ఆదినారాయణ, చిన్నపురెడ్డి, గంటా హరినాద్ రెడ్డి, టీ.కొట్లు అర్వూరి చెన్నయ్య మరియు హనుమంతునిపాడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పెళ్లి కుమార్తె శ్రావణి ని ఆశీర్వదించడం జరిగింది.

ఘనంగా అన్నా చైతన్య పుట్టినరోజు

విశాలాంధ్ర-మార్కాపురం : గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కుమారుడు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య జన్మదిన వేడుకలు అన్నా అభిమానుల కోలాహలం మధ్య బుధవారం సాయంత్రం తన నివాసంలో ఘనంగా జరిగాయి. అన్నా అభిమానులు చిలకలూరిపేట నుండి ప్రత్యేకంగా తయారు చేయించి తెప్పించిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే అన్నా సమక్షంలో క్రిష్ణచైతన్య కట్ చేశారు. అనంతరం ముందుగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు చైతన్యకు స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రిష్ణచైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలు మండలాలకు చెందిన వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కంభం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నేమిలి దిన్నె చెన్నారెడ్డి, ప్రముఖ సామాజిక ఉద్యమ కారులు ఎస్ కె.నజీర్ అహమ్మద్, గోళ్ళ రత్నం బాబు ఉన్నారు.

పాఠశాలలో తనిఖీ

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం అకడమిక్ మానిటరింగ్ బృందం సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రార్థన సమయం మొదలు పాఠశాల ముగింపు వరకు అన్ని అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు వివరములను, పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు, సంస్థాగత ప్రణాళికలు, ఉపాధ్యాయుల దైనందినిలు, బోధనోపకరణాలను పరిశీలించారు. తరగతి వారీగా, సబ్జెక్ట్ వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయుల మాదిరి బోధనను పరిశీలించి కనిష్ట, గరిష్ట స్థాయిలను అంచనా వేశారు. భాషా సామర్థ్యాలను, గణిత సామర్థ్యాలను మరియు విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు కలిగివుండేలా చూడాలని, భాషా నైపుణ్యాలను పెంపొందించాలనీ, విద్యార్థి కేంద్రీకృతంగా కృత్యాధార పద్ధతులను ప్రయోగిస్తూ బోధన చేపట్టాలన్నారు. మూల్యాంకన పత్రాలపై తల్లిదండ్రుల సంతకాలు చేయించాలనీ, తద్వారా విద్యార్థి సామర్థ్యాలను తల్లిదండ్రులు అంచనా వేస్తారని అన్నారు. అనంతరం జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాలను రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా పర్యవేక్షక బృందం సభ్యులు కె.వెంకటరమణయ్య, వై.వీరనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయాల హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన త్రిపురాంతకేశ్వర, బాలాత్రిపుర సుందరీదేవి ఆలయాల హుండీ లెక్కిపు బుదవారం జరిగింది. ఈ లెక్కింపు ఆలయ శివరాత్రి మహోత్సవ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ పద్మజ మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగింది. శివాలయ హుండీ ఆదాయం 9 లక్షల 22 వేల 160 రూపాయలు. అమ్మవారి హుండీ ఆదాయం 9 లక్షల76 వేల701 రూపాయలు వచ్చిందని ఆలయ ఈఓ చెన్నకేశవ రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల పాలక మండలి గౌరవ సభ్యులు,సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో జరిగిన కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎంపీడీవో ఆర్ జనార్దన్ మాట్లాడుతూ మండలంలోని 18 సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ముఖ హాజరు సక్రమంగా వేయడం లేదని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సచివాలయాలకు సక్రమంగా హాజరు కావడం లేదని త్వరలో తనిఖీలు చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని సూచించారు. జడ్పిటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు మాట్లాడుతూ అధికారులు ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఏపీఓ శ్రీనివాసరెడ్డి సమీక్షి స్తుండగా మొక్కలు లేనివారికి బిల్లులు చేసి మొక్కలు ఉన్నవారికి బిల్లులు చేయకుండా ఆపటం ఏమిటి అని వద్దిమడుగు సర్పంచి పిచ్చయ్య ఎంపిటిసి సభ్యుడు చక్కెర వెలుగొండయ్య ఏపీఓను నిలదీశారు. గత సమావేశాల్లో సమస్యలను ఇంతవరకు పరిష్కరించలేదని పేరుకే సమావేశాలు నిర్వహిస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని సిద్ధవరం ఎంపీటీసీ సభ్యుడు మీరావలి అధికారులను ప్రశ్నించారు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పలువురు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ ప్రసాదరావు వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి, ఎంఈఓ ఎస్ కే దాంగే షరీఫ్, ఏపిఎం గోపాలకృష్ణ, వైద్యాధికారులు కే సురేఖ పృథ్వీరాజ్ పశు వైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి పిఆర్ ఏఈ నిరంజన్ కుమార్, హౌసింగ్ అధికారులు వారి శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపర్నెంట్ పి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణం ప్రమాదకరం

ముండ్లమూరు ఎస్సై సంపత్ కుమార్

విశాలాంధ్ర-ముండ్లమూరు : రోడ్లపై ప్రయాణించే వాహనదారులు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు వాహనానికి మించి ఎక్కించి ప్రమాదాలకు అవకాశం ఉందని వాహన చోధకులు ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని ముండ్లమూరు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ అధికారుల సూచనల మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆటోవాలాలకు ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ శాఖ ఇచ్చినటువంటి స్టిక్కర్లను ఆటోలకు అంటించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పొలం పనులకు వెళ్లేవారు, ఉద్యోగ బాధ్యతలకు ప్రయాణించేవారు, కూలి పనులకు వెళ్లేవారు, తమ వాహనాల్లో ఎక్కువ మందిని ఎక్కించుకొని ప్రయాణం చేయడం నేరమన్నారు. దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మందు సేవించి ప్రయాణం చేస్తూ ప్రమాదం కొని తెచ్చుకోవద్దని వాహన దారులకు దారులకు సూచించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణం సాగించాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనల పాటిస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలన్నారు. తద్వారా మీ కుటుంబాలతో పాటు ప్రయాణికుల కుటుంబాలు కూడా సంతోషంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, అంకారావు, రైటర్ శ్రీనివాసరావు మరియు బాబు, సూరిబాబు, ప్రేమనిధి, అంజిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన ప్రకాశంజిల్లా, చీరాల(మం) & మున్సిపల్, పేరాల లోని జవహర్ నగర్ కాపురస్తుడు షేక్ ఖాశింసాహెబ్ గారి కుమారుడు నాగూర్‌బాబు గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా. నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఓటో గ్రామ కాపురస్తులు షేక్ మస్తాన్‌బి గారి తరపున స్థిరాస్తి విక్రయ అగ్రిమెంటుతో కూడిన జి.పి.ఏ.ఏజెంట్ అయిన కారంపూడి హరికృష్ణ గారి వద్ద నుండి ది.19-09-2015న విక్రయ దస్తావేజు నెం.4663/2015 యస్.ఆర్.ఓ.చీరాల ద్వారా కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిని ఋణం కొరకు చోళమండలం ఇన్వెస్ట్ మెంట్& ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL) చీరాల వారిని సంప్రదించియున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు స్థిరాస్తి దఖలు దస్తావేజు నెం.757/2006 యస్.ఆర్.ఓ.చీరాల ది.16-02-2006న షేక్ మస్తాన్‌బి గారి పేరుతో రిజిష్టరు కాబడిన దస్తావేజు పోయినదని సదరు విషయమై ది.21-02-2023న చీరాల 1 టౌను పోలీసు వారి వద్ద నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.MLD012300293477 గా నాక్లయింటు పొందియున్నారు. అట్టి ఆస్తిపై చోళమండలం ఇన్వెస్ట్ మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL) చీరాల వారి వద్ద నుండి ఋణం పొందబోవు చున్నందున ఎవరికైనా పోయిన డాక్యుమెంటు దొరికినయెడల తెచ్చి ఇవ్వగలరని మరియు నాక్లయింటు పొందబోవు ఋణం పై గాని పోయిన దస్తావేజు పైగాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, క్లయిములు, సెక్యూరిటీలు వగైరా ఉన్నచో 7 రోజుల లోపు ఈక్రింది అడ్రస్‌కు తెలియ జేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కేచి ఆస్తిగా పరిగణించబడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను మరియు పొందబోవు ఋణమును బైండుచేయజాలవు.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, చీరాల సబ్.డి॥, చీరాల(మం), చీరాల మున్సిపల్ పేరాల గ్రామం, చీరాల పాత మున్సిపల్ 2వ వార్డు, టి.యస్.నెం.9/1రు గల దీనికి సరియగు పేరాల గ్రామం తాలూకు సర్వేనెం.80/1రు గల ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం.3 రు, త.నెం.3-26-57రు గల అ.నెం.1032014311రు గల జవహర్ నగర్ యేరియా లోని స్థిరాస్తికి హద్దులు. తూర్పు: మిరియాల సుబ్బారావు గారి ఆస్తి హద్దు అ.31లు, దక్షిణం: సర్కారు రోడ్డు హద్దు, అ.36-08లు, పడమర:నూనవ రుక్మిణీ బాయి గారి ఆస్తి హద్దు.24లు, ఉత్తరం:షేక్ బాషా, షేక్ షుకూర్ వగైరాల వారి ఆస్తి హద్దు.అ.36-05లు.ఈ హద్దుల మధ్య గల చ.గ.112లు లేక చ.మీ.93.63లు స్థలము.

శ్రవణ్ త్రిపురమల్లు, B.A., LL.M.
Advocate, D.No.22-11-69, Tripuramallu Complex,
Thunuguntlavari Street, Lalapet, Guntur. Cell: 9032457497

Union Bank | బాలానగర్ బ్రాంచ్
టెక్నోక్రాట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాలానగర్, హైదరాబాద్

సర్ఫేసీ చట్టం 2002 సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు

టు : ఎం/ఎస్. ఎ-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్ 6-3-1104, ప్రియా సర్ఫాస్ అపార్ట్మెంట్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్- 500082, తెలంగాణ. ఋణగ్రహీత/ తనఖాదారు: 1) శ్రీమతి దువ్వూరు సరిత (డైరెక్టర్) భర్త డి.సుబ్బ రామి రెడ్డి, మేజర్, హెచ్.నెం.36, సంతోష్ నగర్, మెహదీపట్నం, హైదరాబాద్- 500028. 2) శ్రీమతి బొల్లా హైమవతి (డైరెక్టర్), భర్త బొల్లా శ్రీనివాసరావు, మేజర్, జి-3 విశిష్ట అపార్ట్మెంట్స్, కొత్తపేట, చీరాల, ప్రకాశం జిల్లా-పిన్-523157. 3) శ్రీ మధనాచారి కంచరి (డైరెక్టర్) తండ్రి మోనాచారి కంచరి, 32 సంవత్సరాలు, డి.నం.2-28, నాంచెర్ల, గండీడ్, రంగారెడ్డి-509337. సహఋణగ్రహీత/తనఖాదారు/ హామీదారు: 1) శ్రీ కొలను శ్రీనివాస్ రెడ్డి తండ్రి శ్రీ తులసి రెడ్డి (లేట్), హెచ్.నెం.1-2-47/4 &5, నిజాంపేట్ రోడ్, నిజాంపేట్ గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, ఆర్.ఆర్. జిల్లా-500049 హైదరాబాద్ తెలంగాణ. 2) శ్రీ బొల్లబోయిన శేఖర్ తండ్రి బి.ముత్యాలు, మేజర్, డి.నం. 3-83/1/ఎ/2/1, గోకుల్ నివాస్ అపార్ట్మెంట్స్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్-టి.ఎస్.

సర్/మేడం,

విషయం: మీరు మా ద్వారా అనుభవిస్తున్న ఎన్‌పీఏగా వర్గీకరించిన క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్షన్ నోటీసు అమలు

005730100032033 ఖాతా నంబర్ కలిగిన మీ ఖాతా/ఖాతా ఎ-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్ బకాయిలు/ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీని తిరిగి చెల్లించడంలో మీ డిఫాల్ట్‌కు అనుగుణంగా 28.09.2022 నాటికి ఎన్‌పీఏ ఖాతాగా వర్గీకరించబడిందని మేము మీకు తెలియజేయడమైనది. ఈ తేదీ నాటికి రూ.7,63,05,552.38 (ఏడు కోట్ల అరవై మూడు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ వడ్డీ & ఛార్జీలు క్రింద చూపిన విధంగా మీ ఖాతాలో బకాయి ఉన్నాయి.

వ.నెం.	సౌకర్యం/ఋణం	పరిమితులు	మొత్తం బాకీ
1	టెర్మ్ లోన్ (005730100032033)	రూ.555.00 లక్షలు	రూ.7,63,05552.38
	మొత్తం	రూ.555.00 లక్షలు	రూ.7,63,05552.38

మేము పదేపదే డిమాండ్ చేసినప్పటికీ, మీరు మీ ఖాతా/ఖాతాలలో బకాయి ఉన్న మొత్తానికి ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు / మీరు మీ బాధ్యతలను విడుదల చేయలేదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల్లోపు లోన్ డాక్యుమెంట్ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం వడ్డీతో కలిపి రూ.7,63,05,552.38 (ఏడు కోట్ల అరవై మూడు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) ల బకాయిలు మొత్తం చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరడమైనది. లేనట్లయితే పేర్కొన్న చట్టం క్రింద సంక్రమించిన ఏదైనా లేదా అన్ని హక్కులను ఉపయోగించడం ద్వారా బ్యాంకుకు అనుకూలంగా మీరు సృష్టించిన ఈ కింది సెక్యూరిటీలను అమలు చేయడానికి మేము ఉపక్రమిస్తామని తెలియజేయడమైనది.

హామీగా పెట్టిన ఆస్తుల వివరాలు:

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చెర్ల మండలం, జడ్చెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీలో ఉన్న ఎసి. 1-04 గుంటల కొలత సర్వే నం.453/ఏలో ఉన్న భూమి మొత్తంగా. హద్దులు: ఉత్తరం: ఉందాండపూర్ రోడ్డు & నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దక్షిణం: శాంతయ్య భూమి, తూర్పు: ఖదీర్ భూమి, పడమర: ల్యాండ్ లార్డ్స్ & నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిగిలిన భూమి.

శ్రీ కె.శ్రీనివాస రెడ్డి: 2) మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం, నిజాంపేట్ గ్రామంలో ఉన్న ఎసి. 0-10 గుంటలు (ఎసి.0-13 గుంటల నుంచి) కొలత సర్వే నం.358లోని భూమి యావత్తు. హద్దులు: ఉత్తరం: పారుగువారి భూమి, మ్యాకల పోచయ్య భూమి, దక్షిణం: పారుగువారి భూమి, బద్మా పరదేశ్ భూమి, తూర్పు: మంగలి యెల్లయ్యకు చెందిన భూమి, పడమర: కమ్మరి రామయ్య భూమి.

శ్రీ బొల్లబోయిన శేఖర్: 3) మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లి మండలం, నిజాంపేట్ గ్రామంలో ఉన్న ఎసి. 0-07 1/2 గుంటలు (ఎసి.0-17 1/2 గుంటల నుంచి) కొలత సర్వే నం.350 & 352 లోని భూమి యావత్తు. హద్దులు: ఉత్తరం: ఎస్.నరసింహ భూమి, దక్షిణం: బొ. పోచయ్యభూమి, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: కెశ్రీనివాసరెడ్డి భూమి.

1) మీరు 60 రోజులలోపు బకాయిలను చెల్లించడంలో విఫలమైతే పేర్కొన్న చట్టం ప్రకారం బ్యాంక్ తన అన్ని హక్కులను వినియోగించుకుని చర్యలు తీసుకుంటుంది. మరియు హామీగా పెట్టిన ఆస్తుల అమ్మకాలతో బకాయిలు పూర్తిగా తీరనట్లయితే మీ నుండి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేయడం కోసం బ్యాంకు న్యాయస్థానం/డెట్ రికవరీ ట్రిబ్యునల్‌లో మీపై చట్టపరమైన చర్య తీసుకుంటుంది.

2) చట్టంలోని సెక్షన్.13 (13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత, బ్యాంకు యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సాధారణ వ్యాపారం మినహా పై హామీగా పెట్టిన ఆస్తుల అమ్మకం లేదా లావాదేవీలు జరపడం నుంచి మీరు నిరోధించబడ్డారు. దీనికి సంబంధించి ఏదైనా ఉల్లంఘన తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని దయచేసి గమనించండి.

3) హామీగాపెట్టిన ఆస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను దయచేసి గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

4) ఇంతకుముందు 01.10.2022న జారీ చేసిన డిమాండ్ నోటీసు చెల్లదు

తేదీ : 14.02.2023, ప్రదేశం : హైదరాబాద్ | సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ప్రారంభించారు. ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైనందుకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం చింతలపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయి నిరాశ్రయరాలిగా మారిన మహిళకు సారె వెంకట నాయుడు, సారె జనార్దన్ నాయుడు మరియు చింతలపల్లి యూత్ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలు దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల హనుమంతరాయునిపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతలపల్లి గ్రామానికి చెందిన వెంకటస్వామి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంకటస్వామి భార్య రంగమ్మ కూడా ప్రమాదంలో గాయాల పాలయింది. వెంకటస్వామి రంగమ్మకు మొత్తం నలుగురు పిల్లలు కావడంతో భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దీంతో సారే వెంకట నాయుడు, సారె జనార్ధన్ నాయుడు చింతలపల్లి యూత్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో రంగమ్మకు రెండు లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం, గోపాలునిపల్లె గ్రామంలో సవరం పెద్ద గోరంట్లయ్య వెంకట రమణాదేవిల కుమారుడు సాయి రామ్ కుమార్ మరియు శ్రీవాహినిలకు జరగనున్న కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. మండల టీడీపీ నాయకులు బిజ్జాల తిరుమలరెడ్డి, గోడి ఓబుల్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తవనం చెంచయ్యకి నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శి, స్నానంపాడు మాజీ మ్మెల్యే తవనం చెంచయ్య 9వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ శ్రీనివాసులు, సీపీఎం టంగుటూరు మండల కన్వీనర్ వి మోజస్, ఎమ్ యానాది, కే. శ్రీనివాస్, స్కూల్. శ్రీను, సీ మాధవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెంచయ్య జీవితం ఆదర్శం అని కొనియాడారు. నీతికి, నిజాయితీకీ అయన అంకితమై ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి అని అన్నారు. సమసమాజాన్ని సాధించటం కోసం జరిగే పోరాటాల్లో ప్రజలందరూ పాల్గొనటమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు

ఘనంగా 'తవనం' వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు : సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ తవనం చెంచయ్య 9వ వర్ధంతి నివాళి కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యాలయం, ఒంగోలు సుందరయ్య భవన్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ డి.హనీఫ్ అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సిద్దయ్య ప్రకాశం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభ సందర్భంగా తీవ్రమైన నిర్బంధం కొనసాగేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉధృతమైన పోరాటాలు జరిగాయని, ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల పోరాటాలు బాగా జరిగాయని, పోరాటాలను ముందుండి నడిపిన వారిలో తవనం చెంచయ్య ఒకరని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పూనాటి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.కె. మాబు, జివి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, డి. సోమయ్య,యం.రమేష్, వెల్లంపల్లి ఆంజనేయులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మా భావజాలం మారదు

- ఎన్ఎన్‌పాడు ఎమ్మెల్యే టీజేఆర్

విశాలాంధ్ర-ఒంగోలు : అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పించటంలో మా భావజాలం మారదని, అందులో భాగంగానే ముఖ్య మంత్రి ఎస్‌సి, ఎస్టీ,బీసీ వర్గాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల కేటా యింపులో పెద్దపీట వేశారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్ బాబు అన్నారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబు మాట్లా డుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులు 18 మందిలో 14 మంది అభ్యర్థులు ఎస్‌సి,ఎస్టీ,బీసీ సామాజిక వర్గాలకు చెందని వారిని ప్రకటించటం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా జగన్ చేశారన్నారు. దీనిని మరుగుపరిచేందుకే చంద్రబాబు గన్నవరం రాజకీయ కుట్రకు తెరతీశారన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మంత్రి సీట్ల కేటాయింపులలోగాని, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్‌ల కేటాయింపులలోగాని సామాజిక న్యాయం పాటించిన పార్టీ వైసీపీ అన్నారు.అంతే కాకుండా మహిళలకు అన్ని రంగాలలో 50శాతం సీట్లు కేటాయించి జగన్ మహిళల పట్ల ఉన్న గౌరవాన్ని తెలిపారన్నారు. రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు జగన్‌కు పాలనలో మంచి సలహాలు ఇచ్చి ప్రజలకు మంచి చేయాల్సింది పోయి కుటిలత్వానికి పాల్పడు తున్నారని ఆరోపించారు. లోకేష్ ముందు తెలుగు బాషను సరిగా నేర్చుకోవాలని అన్నారు. ఆయన పాదయాత్ర పూర్తయ్యేనాటికి తెలుగుదేశం పార్టీ పనికూడా రాష్ట్రంలో అయిపోతుందని జ్యోష్యం చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టనన్ని సంక్షేమ పథకాలు జగన్ తెచ్చారని, చంద్రబాబు అధికారంలోకి వస్తే వాటిని తీసేస్తారన్నారు. ముఖ్యమంత్రినిగాని, మంత్రులనుగాని, ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తే గ్రామస్థాయి నుండి వైసీపీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు, మద్దిపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు మండలాల ప్రజా ప్రతి నిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

'పేస్'లో క్లౌడ్ టెక్నాలజీపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో క్లౌడ్‌టెక్నాలజీపై ఎద్యు స్కిల్స్, ఎడబ్ల్యుఎస్ లు సంయుక్త ఆధ్వర్యంలో టెక్ క్యాంప్ విద్యార్థులకు బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎద్యు స్కిల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వివేక రంజన్, దీప్తి చీమకుర్తి, ఎడబ్ల్యుఎస్ ప్రోగ్రాం సీనియర్ మేనేజర్, పాలోఆల్టో ఆపరేషన్ అనలిస్టు అభీర్ నాయక్ పాల్గొన్నారు. అతిధులు మాట్లాడుతూ ఎడబ్ల్యుఎస్ క్లౌడ్ టెక్నాలజీకి సంబంధించిన సర్టిఫికేషన్, ఉద్యోగ, ఎంటర్ ప్రెన్యూర్‌గా మారటానికికు సంబంధించిన పలు సాంకేతిక అంశాలను విశ్లేషానాత్మకంగా చర్చించటం జరిగింది. ఈ క్లౌడ్ టెక్నాలజీ ఏఏ రంగాలలో ఏఏ విధంగా వినియోగిస్తారో ప్రయోగాత్మకంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి, డీన్ ఆఫ్‌డి ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ రూపా అక్కేష్, ఎద్యు స్కిల్స్ కాలేజీ లెవెల్ కో ఆర్డినేటర్ రాజ్‌కిరణ్ పాల్గొన్నారు.

'ప్రగతి'పై గోప్యత నివేదికలు ఇవ్వని అధికారులు

- అడగడం మానేసిన ప్రజాప్రతినిధులు
- తూతూ మంత్రంగా 'అర్ధవీడు' అభివృద్ధి సమీక్షలు

విశాలాంధ్ర-అర్ధవీడు : అర్ధవీడు అత్యంత వెనుకబడిన మండలం. మైకు తీసుకున్న ప్రతి ప్రజా ప్రతినిధి చెబుతున్నమాటే మరి. దానిని ముందుకు లాగడానికి ఏమి చేస్తున్నారంటే ప్రశ్నార్ధకమే. కనీసం జరిగిన ప్రగతి పై నిర్దిష్టమైన సమీక్ష చేయలేక పోతున్నారనే విమర్శ వినిపిస్తోంది. అధికారులు సహకరించక పోవడమే అందుకు కారణంగా కనిపిస్తోంది. ప్రతి సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో రావాలని ఎంపిడిఓ ఉత్తరువులు ఇవ్వడం చెవిటి వాడి ముందు శంఖం వూదినట్లే అవుతుంది. ఏ ఒక్క శాఖ అధికారి ఆ ఉత్తరువులకు కనీస విలువ ఇచ్చిన దాఖలా లేదు. ఒట్టి చేతులతో సమావేశానికి రావడం, చిత్తు కాగితం తీసి రెండు ముక్కలు మాట్లాడడం హాబీగా మార్చుకున్నారు. ఇది సరి కాదని ప్రస్తుత పాలక పక్షం తొలినాళ్లలో తప్పుపట్టింది. ఆ తరువాత పట్టించుకోవడమే మానేసింది. కేవలం ఎజండా కాగితం చూసుకుంటూ, అధికారులు చెప్పే మాటలు వినుకుంటూ ఆ కొద్ది సమయం గడపడం ప్రజాప్రతినిధులకు పరిపాటయింది. దీనితో అధికారులు చెప్పేవే విన డానికే సమావేశం అయితే! అది తిరోగమనానికి సంకేతమా? లేక పురోగమనానికి ప్రతీకనా? అనే ప్రశ్నలు ఉదయిస్తాయి. ప్రగతి నివేదికలు ఇవ్వడం అంటే మండల పరిషతుకు అధికారులు జవాబుదారీగా ఉన్నట్లుగా చెబుతారు. ఈ మేరకు జారీ అయిన ఎంపిడిఓ ఉత్తరువులను భేఖాతర్ చేస్తున్న అధికారుల తీరు దేనికి సంకేతంగా మండల ప్రజలు భావించాలి ? మండల ప్రజలకు అరుదుగా అందుబాటులో వుండే అధికారులు కనీసం మూడు నెలలకు ఒక్కసారి జరిగే సమావేశానికి నివేదికలు ఇవ్వలేకపోవడం ఏ విలువలకు నిదర్శనమనే ప్రశ్న తలెత్తక మానదు. వీరి తీరు ఇలా ఉంటే పాలకుల వైఖరి భిన్నంగా ఏమి లేదు. మండల అభివృద్ధికి చేయదలచిన పనుల పై సమావేశంలోనే తీర్మానించాలి. వాటిని తోటి సభ్యులకు వినిపించాలి. అలాంటిది ఏదీ సర్వ సభ్య సమావేశంలో జరిగిన దాఖలా లేదు. దీని పై సభ్యుల నుండి ప్రశ్న ఉదయించదు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు అర్ధవీడు ప్రగతి పరస్పర అవగాహనతో గోప్యతను పాటిస్తూ, బహిరంగ వేదికలపై వెనుకుబాటును విచారిస్తోంది. కొత్త ప్రతి పాదనలు వుండవుకనుక రేపు జరిగే సమావేశంలో ఈ అంశం పై చర్చిస్తారేమో చూడాలి.

రేపు ఎంపీ పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి శుక్రవారం జిల్లా పర్యటించనున్నట్లు ఎంపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఒంగోలులో స్థానికంగా జరిగే వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారని తెలిపింది.

ఎడవల్లి పాఠశాలకు బహుమతి

విశాలాంధ్ర-కనిగిరి : జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్‌లో కనిగిరి మండలం ఎడవల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి పి వైష్ణవి ప్రణీత పరిసరాల పరిశుభ్రత- ఆరోగ్యం ప్రాజెక్టును తయారుచేసి మూడో ప్రైజ్ కైవసం చేసుకుంది. ఈ ప్రాజెక్టు తయారు చేయటానికి విద్యార్థికి ప్రేరణ కల్పించిన పాఠశాల ఉపాధ్యాయిని షేక్ బషీరునిషా బేగంకు ఉన్నతాధికారులు అభినందించారు.

దివ్యాంగుడికి సాయం

విశాలాంధ్ర-కనిగి : మర్రిపూడి మండలం గార్లపేట గ్రామానికి చెందిన దివ్యాంగుడైన బింగినపల్లి లక్ష్మన్‌కు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దోసపాటి నరసయ్య బుధవారం నిత్యవసర వస్తువులు, దుస్తులు అందించారు. లక్ష్మణ్ పదమూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై జీవనం సాగిస్తున్నాడు. హైదరాబాదులో బేల్దారి పనులు పనిచేస్తుండగా నాలుగు అంతస్తులు మేడ నుంచి ప్రమాదవశాత్తూ కిందపడి వెన్నుపూస దెబ్బ తగలడంతో నడవలేని స్థితిలో మంచంలోనే ఉన్నాడు. నాలుగు పదుల వయసులో లక్ష్మణ్ భార్య వదిలేసి వెళ్లడంతో తల్లి బాగోగులు చూసుకుంటుంది. లక్ష్మణ్‌కు సాయి మందించిన దోసపాటి నరసయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయం అందించడంలో శ్రీ సాయి కృష్ణ సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రెడ్డి సంధ్య, నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కాజా ఫీర్, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం

సర్పంచ్ దామిరెడ్డి నాగేంద్రరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో మరోసారి సామాజిక న్యాయాన్ని పాటించి బీసీలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం హర్షించే విషయమని కనిగిరి మండల గుడిపాడు సర్పంచ్ దామిరెడ్డి నాగేంద్రరెడ్డి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ స్థానిక సంస్థలు ఎమ్మెల్యే కోటా కింద మొత్తం 18 స్థానాల్లో ఎస్సీలకు రెండు, ఎస్టీలకు ఒకటి, బీసీలకు 11, ఓసీలకు నాలుగు కేటాయించి బీసీలు వైసీపీకి బ్యాక్ బోన్ అని నిరూపించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి కార్పొరేషన్ పదవులతో పాటు ప్రత్యక్ష, పరోక్ష ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించటం వైసీపీకి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి అన్నారు. మరోసారి 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్‌కు మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

వైసీపీ దుర్మార్గాలను ప్రజలకు తెలియచేయాలి

- మాజీ ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో వైసిపి చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు తెలియచేయాలని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో రోజుకొక దాడి, పూటకోక దౌర్జన్యం చేస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు చట్టాన్ని చేతిలోకి తీసుకున్నారని రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు భౌతిక దాడులకు తెగబడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు వివరించాలన్నారు. అదే విధంగా పట్టణంలోని గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను వివరించి మార్చి 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరికి ఓట్లు వేసే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ నిర్దేశించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రతీ వార్డులో నిర్వహించి వైసీపీ పాలనలో పేద, మధ్యతరగతి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ లకు జరుగుతున్న అన్యాయాలను వివరించాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పార్లమెంట్ నాయకులు, రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, యూనిట్, మరియు బూత్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో బుధవారం జరిగిన పోలినేని నరసింహారావు కుమార్తె అలాగే ఉపాధ్యాయులు పి.వి కృష్ణమోహన్ కుమార్తె వివాహ వేడుకలలో టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరిలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ప్రభాకర్ చౌదరి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ జమీర్ బాబు, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, టీవీ కే సుబ్బారావు, షేక్ గౌస్ బాషా, కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ కాజా అహంతుల్లా గుంటుపల్లి శ్రీను, పువ్వాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల వ్యాఖ్యలపై వైసీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : తెలుగుదేశం యస్సీ సెల్ మండల అధ్యక్షులు బాబు చేసిన వ్యాఖ్యలపై వైసిపి యస్సీ సెల్ మండల అధ్యక్షులు తంగిరాల రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాజు మాట్లాడుతు తెలుగుదేశం నాయకులు చేసిన వ్యాఖ్యలతో ఏటువంటి నిజం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు ఎవరికి బుద్ది చెప్పేది త్వరలోనే తెలుస్తుందన్నారు. సంక్షేమ పదకాలు 95శాతం అమలు చేస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరడం ఇష్టం లేని తెలుగుదేశం నాయకులు మా నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిపై ఈ విధంగా బురద చల్లుతున్నరని ఆయన అన్నారు. గన్నవరంలో జరిగిన ఘటనలు వైసిపికి ఏటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. కొడాలి నాని వల్లభనేని వంశీలపై ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ వారి అసత్య ప్రచారం చేయడం తెలుగుదేశం నాయకులకు సరికాదని అన్నారు. వారి పార్టీ కార్యాలయాన్ని వారే ధ్వంసం చేసుకొని వైసిపి నాయకులపై ఆ నింద మోపడం సరైన పద్దతి కాదని హెచ్చరించారు. వైసిపి చేసిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారానే మరల అదికారంలోకి వస్తామని తెలుగుదేశం గెలుస్తుందని పగటి కలలు కనడం మానుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు కోటీ, బీసీ సెల్ నాయకులు పోటు అచ్చయ్య, వైసిపి నాయకులు ప్రసన్న కుమార్, హరినాథ్, రాజు, కోటీ తదితరులు పాల్గొన్నారు.

కదులుతున్న ట్రైన్‌పై రాళ్లు విసరడం నేరం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : వేగంగా కదులుతున్న ట్రైన్‌పై రాళ్లు విసరడం చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. మార్కాపురం రైల్వే స్టేషన్ ఎస్ఐ నాగరాజు ఆదేశాల మేరకు బుధవారం మార్కాపురం మండలం రాయవరం ఎస్సీ కాలనీలో గ్రామ ప్రజలకు కదులుతున్న రైలు బండిపై రాళ్లు వేయడం, ట్రాక్‌పై ఇతర రకాలైన వస్తువులు ఉంచడం, వంటి కార్యక్రమాలు చేయడం నేరంగా పరిగణించడంతో పాటు అటువంటివారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే అనుమతి లేని ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ దాటడం కూడా చట్ట ప్రకారం నేరం అందువల్ల ప్రజలు పైవిషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈమధ్య కాలంలో వందేమాతరం ఎక్స్ ప్రెస్‌పై కొంతమంది ఆకతాయిలు రాళ్లు వేసిన సంఘటనతో రైల్వే అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రైల్వే పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చారి, కాలనీ ప్రజలు, పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా చెత్తను తొలగించిన మాజీ ప్రజా ప్రతినిధి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల కేంద్రం నుండి చిలక లేరు వాగు వెళ్లే రోడ్డు మార్గంలో అద్దంకి దర్శి ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి

గ్రామస్తులు దుకాణదారులు కొంతకాలం నుండి చెత్తాచెదారం వేయడంతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ ఉండేది. ఈ విషయాన్ని పలువురు గ్రామస్తులు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సరే స్పందన లేదు. దీంతో నిత్యం ముండ్లమూరులో తన వ్యాపార లావాదేవీలు సాగిస్తున్న తాళ్లూరు మండలం విఠలాపురం, రమణాలవారిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పాలెపోగు విజయ రాజు దృష్టికి ఆయన మిత్రుడు బత్తిన సురేష్ తీసుకువెళ్లి చర్చించుకు న్నారు. దీంతో స్పందించిన మాజీ సర్పంచ్ విజయరాజు ముందుకు వచ్చి తన జెసిబితో చెత్త చేదారాన్ని తీసి ట్రాక్టర్ ట్రక్కు ద్వారా ఊరికి దూరంగా పడవేశారు. దీంతో ఆ ప్రాంతంలో దుర్వాసన బాధ తప్పినట్లు అయింది. ఈ దారిలో ప్రయాణం సాగించే గ్రామాలైన తమ్మలూరు, నాయుడుపాలెం, పెదరావిపాడు, ఉమా మహేశ్వర పురం, పూరిమెట్ల, భీమవరం, ఈదర, జమ్మలమడక, మక్కినేని వారిపాలెం, బొప్పుడివారిపాలెం, స్థానిక గ్రామ ప్రజలు విఠలాపురం మాజీ సర్పంచ్ పాలెపోగు. విజయరాజును బత్తిన సురేష్‌లను పలు స్థానికులు అభినందించారు.

గ్రామాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయా గ్రామాల సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సర్పంచి తమ వంతు బాధ్యతగా ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఏమైనా నేరాలు జరిగితే సులభంగా గుర్తించే వీలు ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అవకాశం ఉన్నంత మేరకు ప్రధాన కూడళ్లను గుర్తించి అవసరమైనవన్నీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చొప్పరపు వెంకటేశ్వర్లు, నలమోలు వెంకటేశ్వరరావు, వేముల పద్మావతి శ్రీనివాసరావు, గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డి, కందిమల్ల గీతాంజలి, గొర్రె శ్రీదేవి రాముడు, చిమ్మిని రామకృష్ణ, వంగల పద్మావతి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమెరికన్ ఆంకాలజీ పెదకాకాని వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నిపుణులు రాధా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు క్యాన్సర్ వ్యాధి నియంత్రణలో భాగంగా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీర్ఘకాలికంగా తరచూ దగ్గు కళ్లపడటం వంటివి లక్షణాలు ఉన్నట్లయితే ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. అలసటగా ఉండడం బరువు తగ్గడం తరచుగా ఉన్నట్లయితే రక్త క్యాన్సర్ సంభవించే అవకాశం ఉందన్నారు. కడుపునొప్పి మలంలో రక్తం. తరచుగా విరోచనాలు మలబద్ధకం మన మల ద్వారం నుంచి అధికంగా గాలిపోవడం వంటివి ఉన్నట్లయితే పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. రొమ్ములో చంకలో గడ్డ కట్టడం చనుమొలులో రక్తం లేదా ఇతర ద్రవాలు కారడం జరుగుతుంది. రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. మలవిసర్జనలో ఇబ్బందిగా ఉండడం వెన్నులో లేదా కాళ్లు మరియు చేతులు నొప్పి మూత్రం పూర్తిగా విసర్జించలేక పోవడము జరుగుతుంటే వీర్య గ్రంధి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఆమె తెలియజేశారు. అనంతరం శిబిరంలో 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు, ఐదు మందిని గుర్తించి వారి నీ ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని వి జ్యోతి, ఎం జాస్మిన్, సిబ్బంది సిహెచ్ఓ నారాయణ, స్టాఫ్ నర్స్ రత్నకుమారి, హెచ్‌వి కన్యాకుమారి, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఫార్మసిస్ట్ యుగంధర్, ల్యాబ్ టెక్నీషియన్ నాగార్జున, ఎఫ్ఎన్ఓ స్మైలీ, దిలీప్ కుమార్, స్వప్న, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

రాక్షస పాలనకు ఓటమి భయం

మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు లోకేష్ బాబు యువగళం పాదయాత్రతో వైసీపీ పెద్దలకు ఓటమి భయం పట్టిందని మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి చెప్పారు. బుధవారం ఉదయం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాల్యాద్రి చౌదరి మాట్లాడుతూ వైసిపి రౌడీ మూకలు గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడులు చేసి విధ్వంసం సృష్టించిన వైసీపీ నాయకుల పై చర్యలు తీసుకోకుండా టీడీపీ నేతల పైన అ అక్రమ కేసులు బనాయించిన దుర్మార్గపు చర్యను మాల్యాద్రి చౌదరి తీవ్రంగా ఖండించారు. పట్టాభిపై పోలీస్‌లు చేసిన కస్టోడియల్ టార్చర్‌ను ముక్త కంఠంతో రాష్ట్ర ప్రజలు ఖండించా లన్నారు. కార్యక్రమంలో అలుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ గౌస్ బాషా, హుస్సేన్ రావు యాదవ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, టివికే సుబ్బారావు, గుంటుపల్లి శ్రీను, పువ్వాడి వెంకటేశ్వర్లు, దేవరపుమాల్యాద్రి, ఇర్రి కోటిరెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, యాదాల మాలకొండయ్య పాల్గొన్నారు.